స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్ రైతు

సంపుటి : 79 సంచిక 22 30-5-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

షైన్
సూపర్ స్పెషాలిటి దంత వైద్యశాల
పత్యేక ప్రత్యేకతలు
పూర్తిగా/పాక్షికంగా కదులుతున్న పళ్ళతో బాధపడుతున్న వారికి అత్యాధునిక పద్ధతిలో ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చుట.
ఇంప్లాంటేషన్.
ఎత్తుపళ్ళు, వంకరపళ్ళు సరిచేసే చికిత్స.
రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్.
డా॥ SK. మహమ్మద్ అలి
కాస్మెటిక్ డెంటల్ సర్జన్
16-1064, పోలీస్ వెంకటయ్య లైన్, పొగతోట, నెల్లూరు -524 001
ఫోన్ : 0861 - 2340032



a *** hotel with 5 star comforts
D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003, Ph: 0861 - 2317777

### అవధులు దాటుతున్న ఆనం అవినీతి...

# వేణుగోపాలుడికి 50 కోట్ల శరగోపం

నెల్లూరు మూలపేటలోని వేణుగోపాలస్వామి దేవాలయానికి చెందిన భూముల అమ్మకంలో భారీ కుంభకోణం ఒకటి ఆలస్యంగా బయటపడింది. వేణుగోపాలస్వామి దేవస్థానానికి నెల్లూరు చుట్టు ప్రక్కల విలువైన భూములున్నాయి. ఆ గుడి కట్టించిన కంటాబత్తిన కుటుంబం తమ యావదాస్తినీ స్వామి వారికి అర్పణ చేసింది. తమకు వారసులు లేకపోవడంతో, ఆనాటికి ప్రజాజీవితంలో వెలుగులో వున్న ఎసి సుబ్బారెడ్డికి ఆ బాధ్యత అప్పచెప్పి, చనిపోయారా దంపతులు. ఎసి వ్యక్తిత్వం తెల్సిన సంగతే. ప్రజల కోసం జీవించిన నాయకుడాయన. అందువల్ల తన జీవిత కాలం మొత్తం గుడి ఆస్తులను భయభక్తులతో రక్షించారు. ఇప్పుడున్నది చెట్టు పేరు చెప్పుకుని కాయలమ్ముకునే కుక్కమూతి పిందెలు. గుడినీ, గుడిలోని లింగాన్ని దిగమ్రింగ కల్గిన ఘనులు. అందువల్లనే ఆస్తులన్నీ హరించుకపోయి వేణుగోపాలుడు కుచేలుడిగా మారిపోతున్నాడు. ధర్మకర్తలు మాత్రం అపర కుబేరులుగా కళ కళలాడిపోతున్నారు.

కంటాబత్తిన కుటుంబం ఆ దినాలలో నెల్లూరులో పెద్ద భూస్వాముల క్రింద లెక్క వారికి నెల్లూరు పరిసరాలలో వందలాది ఎకరాల భూములుండేవి. వాటన్నిటినీ వేణుగోపాలస్వామి గుడికి దానంగా ఇచ్చారు. నెల్లూరు టౌన్ విస్తరణ వల్ల, అవన్నీ టౌన్లో భాగంగా కల్సి పోయాయి. వాటి విలువ అనూహితంగా పెరిగింది. కోట్లలో ధర



వేణుగోపాలస్వామి గుడి ధర్మకర్త హోదాలో ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి ఒక మహిళకు ఉచితంగా ధారాదత్తం చేసిన దేముడి స్థలం; అందులో ఎంత పెద్ద భవనం కట్టారో చూడండి!

పలుకుతున్నాయి. ఎసి సుబ్బారెడ్డి, ఆయన తర్వాత ఆనం వెంకటరెడ్డి ఆ ఆస్తులన్నిటినీ తమ స్వంత ఆస్తులకంటే జాగ్రత్తగా కాపాడారు. రైతులు సకాలానికి మక్తా కట్టకపోతే వారే స్వయంగా వెళ్లి, వసూలు చేసుకొని వచ్చేవారు. ప్రతి పైసా దేముడి ఖాతాలో జమ చేసి, ఆలయ నిర్వహణకు లోపం జరగకుండా చూసేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. భూములన్నీ అమ్మి పారేయడం, ఏదో ఒక కుంటి సాకు చూపించి ఆ సొమ్మును అరిగించుకోవడం ఆనవాయితీ అయ్యింది. ధర్మకర్తల ఈ అధర్మ కార్యం వల్ల, జిల్లాలోని గుడులన్నిటిలోకీ అత్యంత సంపన్నుడిగా పేరు పొందిన వేణుగోపాలుడు కుచేలవతారం ఎత్తక తప్పడం లేదు. ఒక్కొక్కరోజు నిత్య నైవేద్యానికి, అర్చకుల పోషణకు కూడా బొక్కసం తడుముకోవాల్సిన దుర్గతి పడుతున్నది.

కొంచం కొంచంగా తింటూ పోతే, ఎప్పటికీ ఆస్తులు తరిగేట్లు లేవన్న అసంతృప్తి కల్గిందేమో, ధర్మకర్తలు ఏక మొత్తంగా స్వామికి శరగోపం పెడుతున్నారు.

తరువ 4వ పేజీలో

ప్రభవ
పొగతోట-నెల్లూరు. ఫోన్: 2323167, 2329567
ప్రతి రోజు ఉ. 9గం॥ల నుండి రా. 9గం॥ల వరకు.
ఆదివారం కూడా ప్రభవ తెరచి వుండును.

## హెచ్చరిక నోటీసు

నా కక్షిదారులైన 1. సర్వబోట్ల వెంకట సుబ్రహ్మణ్య రవికుమార్, 2. ఎస్.వి.ఎస్. శివకుమార్, 3. ఎస్. సునీల్ కుమార్, 4. ఎస్. జయలక్ష్మి, 5. ఎస్. లక్ష్మయ్య 6. ఎస్. కృష్ణ ప్రసాద్, 7. ఎస్. వెంకటశేషయ్య 8. ఎస్. మురళీ మోహన్, 9. ఎస్. వసంత లక్ష్మి, 10. ఎస్. శాంతారామ్, 11. ఎస్. శివరామ శర్మ, 12. ఎస్.వి.ఎస్. లక్ష్మణ ప్రసాద్, 13. ఎస్. మారుతి మహిపాల్, 14. ఎస్. గిరిధర్‌రెడ్డి అను వార్లు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా నెల్లూరు జిల్లా, నెల్లూరు తాలూకా, కనుపర్తిపాడు గ్రామము లోని సర్వే నెం. 141/1, 141/3 ర్లు లోని య. 41.96 మెట్ట భూమి సదరు గ్రామంలో యినాం చెరువుగా గుర్తించబడి యున్నది. మరియు పైన తెలిపిన నా కక్షిదారులు సదరు భూమికి యినాందార్లుగా పూర్తి హక్కు అనుభవం కలిగియున్నారు. సదరు భూమికి సంబంధించి 1. దేగా శ్రీనివాసులు రెడ్డి, 2. దేగా వెంకట రజనీ, 3. కోర మాలకొండయ్య మరియు పొత్తూరు వంశీకృష్ణ వగైరాలు నెల్లూరు తహశీల్దారు వారి నుండి పొందియున్న రైతువారి పట్టాలు చట్టపరంగా చెల్లవని మరియు సదరుపట్టాలు రద్దు చేయవలసినదిగా నా కక్షిదారులైన అసలు యినాందార్లు నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి గారికి అప్పీల్ చేసుకొని యున్నారు. సదరు అప్పీలు కేసు నెం. ఆర్. సి.జి.నెం.755/08 నెల్లూరు ఆర్.డి.ఓ. వారి వద్ద పెండింగ్‌లో వున్నది. సదరు భూమికి సంబంధించి నెల్లూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో I.A.No. 193/80 in O.S. No. 121/08 దావా పెండింగ్‌లో వున్నది. పై విషయములు అన్నియు దాచి పైన తెలిపిన దేగా శ్రీనివాసులు రెడ్డి వగైరాలు పై భూమిని ప్లాట్లుగా చేసి శ్రీ వెంకయ్యస్వామి ఎన్‌క్లేవ్ పేరిట అమాయకులైన కొనుగోలుదార్లకు విక్రయం చేసే ప్రయత్నం చేయుచున్నారు. కావున ఇందు మూలముగా అందరికి తెలియజేయడం ఏమనగా పైన తెలిపిన యినాం చెరువులో వేసిన ప్లాట్లకు సంబంధించి ఎవరైనా ఎలాంటి లావాదేవీలు జరిపినచో అవి చట్ట విరుద్ధం మరియు నా కక్షిదారులకు ఏ విధంగా బద్ధగించవు మరియు నా కక్షిదారులు తీసుకొనబోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని తెలియజేయడమైనది.

షేక్ అలిఫ్ మూలిక్, B.A., B.L., అడ్వకేట్, నెల్లూరు. సెల్ : 98490 33875

కృష్ణ చైతన్య...
ఫలితాలను చూసేందుకు
... రెండు కళ్ళు చాలవు
నాడు గాంధీజీ... ఆయుధం లేకుండా-స్వాతంత్ర్యం తెచ్చారు.
నేడు కృష్ణ చైతన్య... అతి సామాన్యులను-మేధావులుగా చేసింది.
SSCలో 494/600 (82%)... నేడు ఇంటర్‌లో 981/1000 (98%)... ఇది జూనియర్ కళాశాలల రికార్డ్.
ఇంటర్‌లో 554/1000 (54% - కంపార్ట్‌మెంట్)....నేడు డిగ్రీలో 95.5% (యూనివర్సిటీ టాపర్)... ఇది డిగ్రీ కళాశాలల రికార్డ్
నెల్లూరులో ఎంసెట్ తొలి బ్యాచ్ ద్వారా.... 1000+ర్యాంకు ఏ కళాశాల సాధించ లేదు. అతి సామాన్య విద్యార్థులచే... కృష్ణచైతన్య సాధించింది.... ఇది నెల్లూరు రికార్డ్
లాంగ్ టర్మ్ కాదు... కేవలం సీనియర్ ఇంటర్ ద్వారా. అదియును ఒకే బ్రాంచ్-నెల్లూరు ద్వారా... 497 ర్యాంకులు.
నెం. 1
ఇంటర్ - 2008
డిగ్రీ - 2008
ఎంసెట్ - 2008
కృష్ణ చైతన్య జూనియర్ డిగ్రీ & పి.జి. కళాశాలలు
నెల్లూరు. ఫోన్ : 93462 61101, 02, 09, 13

# గనులు, భూగర్భ శాఖలో అవినీతి ఘనులు!

జిల్లాలో ఖనిజ సంపదకు ఎటువంటి కొదువ లేదు. ఈ సంపదే ఈ శాఖ అధికారులను అనతి కాలంలోనే లక్షాధికారుల్ని చేస్తుంది. జిల్లాలో ఖనిజ సంపద, అనుసంధాన పరిశ్రమలు, ఖనిజాదాయ వసూళ్ల గురించి ఏమాత్రం ఈ శాఖ అధికారులు, సిబ్బంది పట్టించుకోకుండా, అక్రమార్జనకే ప్రాధాన్యతనిస్తున్నారు.

**జిల్లాలో 14 రకాల ఖనిజ నిక్షేపాలు దొరుకుతున్నాయి. ఇవి దొరికే గనులను లీజుకిచ్చి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాల్సిన అధికారులే కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అతి తక్కువకు లీజుకిచ్చి తాము లక్షలార్జిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు.**

జిల్లాలో ఎక్కడ ఖనిజ సంపద వుంది; వీటిని ఎవరు అనుభవిస్తున్నారు అన్న వివరాలు తెలుసుకొని అక్కడ మామూళ్లు కుదుర్చుకోను ప్రత్యక్షమై పోతుంటారు గనులు, భూగర్భ శాఖ అధికారులు.

ఖనిజ సంపద, భూగర్భ నిక్షేపాలను సంరక్షించాల్సిన అధికారులు, అనధికారికంగా కాంట్రాక్టర్లు, పారిశ్రామిక వేత్తలకు అప్పగించి లక్షలాది రూపాయలు దండుకొంటున్నారు.

పులికాట్ సరస్సులో ఎంతో విలువైన సున్నపు గవ్వల నిక్షేపాలు వున్నాయి. గూడూరు, రాపూరు పరిసర ప్రాంతాలలో అభ్రకం నిల్వలు లెక్కలేనన్ని వున్నాయి. అభ్రకం ఎగుమతి ద్వారా మన దేశానికి విదేశీ మారక ద్రవ్యం వస్తుంది. ఖనిజ వనరులను సద్వినియోగపరిచే బాధ్యతను గనులు, భూగర్భ శాఖకు ప్రభుత్వం అప్పగించింది.

గనులు లీజుకివ్వడం, ఖనిజోత్పత్తి, ఖనిజాల నుండి ప్రభుత్వానికి రావాల్సిన పన్నులను సక్రమంగా వసూలు చేయడం, ఔత్సాహికులకు ఖనిజాధార పరిశ్రమలను నెలకొల్పేందుకు సూచనలు, సలహాలు ఇవ్వడంలో నిరంతరం గనులు, భూగర్భ శాఖ అధికారులు నిమగ్నమై వుండాలి.

జిల్లాలో 14 రకాల ముఖ్యమైన ఖనిజ నిక్షేపాలు దొరుకుతున్నాయి. అభ్రకం, సున్నపు గవ్వలు, కొలిమి ఇసుక, పలుగు రాయి, ముగ్గు రాయి, బొంతరాయి, వర్మిక్యూలైట్, ఇనుప రాయి, గార్నెటు, ఫెల్స్‌పార్, రోడ్డు మెటల్, కలర్ గ్రానైట్, లైమ్ కంకర, చలువరాయి తదితర ఖనిజ సంపద లభిస్తున్నది.

గూడూరు, రాపూరు పరిసర ప్రాంతాల్లో దాదాపు 100 కిలోమీటర్ల పరిధిలో అభ్రకం లభిస్తుంది. దీన్ని అధిక వేడిమికి తట్టుకొనే శక్తిగల ఏకైక ఖనిజంగా పేర్కొంటారు. దీనిని విద్యుచ్ఛక్తి, మోటారు పరికరాలు, విమానాల తయారీ, అభ్రకపు ఇటుకల తయారీ పరిశ్రమలకు వినియోగిస్తారు. దీని ద్వారా ప్రభుత్వానికి కేవలం 37 లక్షల రూపాయలు సంవత్సరానికి ఆదాయం వస్తుందట. దీన్ని నమ్ముదామా?

వింజమూరు మండలంలో లభించే ముగ్గురాయిని చమురు త్రవ్వకాలు, రంగుల బట్టలు, రబ్బరు, కాగితం పరిశ్రమలలో వాడుతారు. కావలి, మునునూరు ప్రాంతాలలో బొంత రాయి ఖనిజాన్ని సిమెంటు పరిశ్రమలలో ఒక మిశ్రమంగా ఉపయోగిస్తారు. రాష్ట్రంలోని అన్ని సిమెంట్ కర్మాగారాలలో ఈ ఖనిజాన్ని వాడుతున్నారు.

అదే విధంగా గూడూరు డివిజన్‌లోని పాలిచర్ల, చెన్నూరు, చాగణం గ్రామాలలో వర్మిక్యూలైటు ఖనిజం లభిస్తుంది. దీనిని ఉష్ణ సంవహన ఇటుక తయారీలోనూ, అగ్ని నిరోధక, క్రిమి సంహారక మందులలో వినియోగిస్తారు.

రోసనూరు, సిరసనంబేడు గ్రామాలలో లభించే ఇనుపరాయి ఖనిజాన్ని ఉక్కు పరిశ్రమలో వాడుతారు. ఇవి గాక చిన్నతరహా ఖనిజాలుగా పిలువబడే రోడ్డు మెటల్, కలర్ గ్రానైట్, లైమ్ కంకర, చలువ రాయిని గృహ నిర్మాణాలు, గృహాలంకరణ కోసం ఉపయోగిస్తారు.

మన జిల్లాలో లభించే సున్నపు గవ్వలు ఉపయోగించే పరిశ్రమలు తడ, సూళ్లూరుపేట ప్రాంతాల్లో స్థాపించి వున్నాయి. కొలిమి ఇసుకను ఉపయోగించి వివిధ లోహాలను తయారుచేసే కర్మాగారాలు హైదరాబాద్, చెన్నై నగరాల్లో వున్నాయి. మన జిల్లాలో దొరికే ముగ్గురాయి ఖనిజాన్ని రంగులు, రబ్బరు, కాగితం పరిశ్రమ, కృత్రిమ దంతపు వస్తువులు, ముద్రణ సిరా తదితర చిన్న తరహా పరిశ్రమలలో ఉపయోగిస్తారు. అదే విధంగా వర్మిక్యూలైట్, పలుగురాయి, ఫెల్స్‌పార ఖనిజాలను ఉపయోగించి పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం వున్నా ఆ దిశగా అధికారులు కృషి చేయడం లేదు.

గనులు, భూగర్భ శాఖ పని తీరును పర్యవేక్షించేందుకు ఒక డిప్యూటీ కంట్రోలర్‌తోపాటు ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు, ఒక జియాలజిస్టు, ఇద్దరు ఇంజినీర్లు, సిబ్బంది ఈ కార్యాలయంలో విధులు నిర్వహిస్తుంటారు. జిల్లాలో ఖనిజ సంపద ద్వారా సంవత్సరానికి దాదాపు కోటి రూపాయల మేరకు రాయల్టీ కింద ప్రభుత్వానికి జమ అవుతుంటుంది.

జిల్లాలో 133 హెక్టార్లలో క్వారీలు వున్నాయి. ఇవి నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నా వాటి గురించి ఏ మాత్రం అధికార్లు చర్యలు తీసుకోవడం లేదు.

అదే విధంగా 34 స్టోన్ క్రషర్‌లు ఏర్పాటు చేసి వున్నాయి. వీటిలో కొన్ని నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తుండగా మరి కొన్నింటికి అనుమతి లేకుండానే అనధికారికంగా ఏర్పాటు చేసినట్లు తెలుస్తున్నది. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్న ఈ శాఖ అధికారులు, సిబ్బందిపై జిల్లాస్థాయి,



ఈ గనుల్లో దాగిన అవినీతి ఎంతో...

ఇతర శాఖల అధికారుల పర్యవేక్షణ తనిఖీలు వుండవు.

దీంతో ఈ శాఖ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అనతి కాలంలోనే లక్షాధికారులై పోతున్నారు. ఈ కార్యాలయంలో కాంట్రాక్టర్లు, పారిశ్రామికవేత్తలకే నిత్యం సంబంధాలుంటాయి తప్ప, ప్రజలతో వుండవు.

తెలుగుగంగ, ఇతర రోడ్డు నిర్మాణాలకు అక్రమంగా ఎటువంటి అనుమతి లేకుండా క్వారీల నుంచి గ్రావెల్, బొంతరాళ్లను జెసిబిల ద్వారా వెలికితీసి కాంట్రాక్టర్లు తరలించుకుపోతున్నారు. ఈ వ్యవహారం కలువాయి, రాపూరు ప్రాంతంలో తెలుగుగంగ కాల్వ పనులలో ఎక్కువగా జరుగుతుంటుంది.

పై పనులు చేసే కాంట్రాక్టర్ల నుంచి ముందుగా ఈ శాఖ అధికార్లకు ఆశించిన మేరకు మామూళ్లు అందుతుంటాయి. మామూళ్లు అందుకున్న అధికార్లు క్వారీల వైపు కన్నెత్తి కూడా చూడకుండా ఖనిజ సంపదను తరలించుకు వెళ్లేందుకు పరోక్షంగా సహకరిస్తుంటారు.

సిలికా ఇసుక నిక్షేపాలు భూమిలో నుంచి వెలికితీసే ఇతర ఖనిజ సంపద మన జిల్లాలో విస్తారంగా లభిస్తుంది. వీటిని ఇతర ప్రాంతాలకు ముడి సరుకు రూపంలో ఎగుమతి చేయబడుతుంది. శుద్ధిచేసే పరిశ్రమలను జిల్లాలో ఏర్పాటు చేస్తే కొంత మందికైనా ఉపాధి అవకాశాలు దొరికే వీలుంటుంది. దీనిపై అధికారులతోపాటు

తరువాయి 14వ పేజీలో

సాధారణ ఫీజులు సాధారణ విద్యార్థులతో అసాధారణ మైన ఫలితాలు సాధించడమే
శ్రీ నేతాజీ (MSR) ప్రత్యేకత
2008 సం॥లో S.S.C లో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 47 మంది
580/600
రాష్ట్రంలో 9వ స్థానం.. జిల్లాలో 1 మొదటి స్థానం
T. ROOP VARUN H.T.No. 0528138
561/600 K. SATHAVAHANA H.T.No. 0529127
560/600 V. GIRISH KUMAR H.T.No. 0528152
560/600 P.V. CHAKRADHAR H.T.No. 0528841
559/600 G. SAI KRISHNA H.T.No. 0528144
556/600 D. MADHAVA RAO H.T.No. 0528154
552/600 G. NAVEEN H.T.No. 0529139
ఫలితాల విశ్లేషణ
Telugu - 99
Hindi - 98
English - 94
Maths - 100
Science - 99
social - 96
క క్షే త్ర లి
6 నుండి 10వ తరగతి వరకు I.I.T ప్రత్యేక క్యాంపస్ త్వరలో ప్రారంభం
నెల్లూరు సిటీలోని అన్నిప్రాంతములకు బస్సు, వ్యాన్ సౌకర్యం కలదు. బాలబాలికలకు వేర్వేరు హాస్టల్ వసతి కలదు.
శ్రీ నేతాజీ MSR విద్యాసంస్థలు
విజయమహల్ ఎదురుగా, నెల్లూరు - 1.
ఫోన్ : 2329470, 2328824, సెల్ : 99489 20978, 92906 89859

## పరిహారం కోసం ఎదురు చూపు

భూములను స్వాధీనం చేసుకొని ఏడాది గడుస్తున్నా నష్టపరిహారం చెల్లించక పోవడంతో దొరవారిసత్రం మండలంలోని నెల్లూరుపల్లి గ్రామరైతులు ఆందోళన చేపట్టారు. గత సంవత్సరం తెలుగుగంగ కాలువకుగాను 68, 69, 70, 71 సర్వే నెంబర్లలో రైతుల నుంచి భూములను అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పరిహారం అందజేయక పోవ

### నెల్లూరుపల్లి రైతులకు దిక్కెవరు?

డంతో రైతులు మండి పడుతున్నారు. 25 ఎకరాల వరకు రైతులు భూముల్ని కోల్పోయారు. పట్టా భూములకు కూడా నష్టపరిహారం ఇవ్వకపోవడం పట్ల రైతులు అధికారులను శాపనార్థాలు పెడుతున్నారు. తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్‌ని కలసి విన్నవించినా చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు వుంది తప్పితే తమ గురించి పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.




హైదరాబాద్‌లోని ఆంధ్రజ్యోతి దినపత్రిక కార్యాలయంపై ఎమ్మార్పీఎస్ కార్యకర్తల దాడిని నిరసిస్తూ నెల్లూరులో ప్రదర్శన నిర్వహిస్తున్న జర్నలిస్టులు.

## కలిగిరిలో నీటికి కటకట

వేసవిలో మండుటెండలకు తోడు నీటి ఎద్దడి పలు గ్రామాల్లోని ప్రజలను ఇబ్బంది పెడుతుంది. జిల్లాలో పలు చోట్ల బోర్లు చెడిపోయి, నీటికోసం అష్ట కష్టాలు పడుతున్నారు. కలిగిరి మండలంలో ఈ సమస్య తీవ్ర రూపం దాల్చింది. చెడిపోయిన బోర్లు ఒక వైపు, మరో వైపు రక్షిత మంచినీటి పథకాలున్నా అవి సక్రమంగా పనిచేయక స్థానికులు తీవ్ర మంచినీటి ఎద్దడిని

### బోర్లు చెడిపోయినా రిపేర్లేవి?

ఎదుర్కొంటున్నారు. కలిగిరి మండలం పరిధిలోని 30కి పైగా గ్రామాల్లో బోర్లు చెడిపోయాయి. మండల కేంద్రమైన కలిగిరి పంచాయితీలో ఆరుబోర్లు చెడిపోయి నెలలు గడుస్తున్నా రిపేరు చేసే దిక్కులేదు. తెల్లపాడు బిసి కాలనీలో రెండు బోర్లు చెడిపోయి ఏడాది దాటుతున్నా అతీగతీ లేదు. కృష్ణారెడ్డిపాళెం ఎస్టీ కాలనీలోనూ ఇదే పరిస్థితి. పెద్ద

తరువాయి 14వ పేజీలో

# రైతు చైతన్య యాత్రలకు స్పందన కరవు!

రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రైతు చైతన్య యాత్రలు జిల్లాలోను జరుగుతున్న విషయం తెలిసిందే. అధికారులు ఆర్భాటంగా చేపట్టిన రైతు చైతన్య యాత్రలకు రైతుల నుంచి స్పందన కొరవడింది. జిల్లాలోని పలు ప్రాంతాలలో రైతు చైతన్య యాత్రలు రైతులు లేక వెల వెల పోతున్నాయి. రైతులను ఈ కార్యక్రమానికి తీసుకొని వచ్చేందుకు స్థానిక అధికారులు నానా తంటాలు పడుతున్నారు. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలకు, మన జిల్లాలో వ్యవసాయ పనుల ప్రారంభానికి తేడా వుంది. మన జిల్లాలో అక్టోబర్ మాసాంతానికి గానీ సేద్యపు పనులు ప్రారంభం కావు. రాష్ట్రవ్యాప్తంగా వుండే పద్ధతులను దృష్టిలో పెట్టుకొని ఈ యాత్రలను ప్రారంభించినందువల్ల విఫలమయ్యాయనేది ఒక వాదన. మండు

### ప్రచారార్భాటం తప్ప రైతులు లేరు.

టెండలు మరోవైపు చైతన్య యాత్రలకు అంతరాయంగా మారుతున్నాయి. ఆయా గ్రామాల్లో యాత్రలకు సంబంధించిన ప్రచారం, జన సమీకరణ బాధ్యతల్ని ఆదర్శ రైతులకు అప్పగించినా ఆశించిన ఫలితం కనపడక పోవడంతో పల్లెబాట పట్టిన వ్యవసాయ, వ్యవసాయపరమైన వివిధ శాఖల అధికార యంత్రాంగానికి జనాలులేని యాత్రలను చూసి నిరుత్సాహం వస్తున్నది. రైతు చైతన్య యాత్రల ఉద్దేశం మంచిదే అయినా కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకోవాలనే ఆదుర్దా గ్రామాల్లో కొరవడడంతో ఎంత వ్యయప్రయాసలకోర్చి నిర్వహిస్తున్నా ఈ యాత్రలు వృథా ప్రయాసగా మారుతున్నాయి. ఆదర్శ రైతులన్న వారు చిన్నపాటి బాధ్యతలను నిర్వర్తించి విజయ వంతం చేయలేక పోవడం పట్ల అధికారులు రుస రుస లాడుతున్నారు.



ఐసెట్‌లో రాష్ట్రంలో ప్రథమునిగా నిలచిన నెల్లూరు శ్రీహర్ష కోచింగ్ సెంటర్ విద్యార్థి వంశీ చైతన్యను అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ రామ్‌గోపాల్. ప్రక్కన కోచింగ్ సెంటర్ డైరక్టర్లు షణ్ముఖాచారి, ఎ.హరిబాబు వున్నారు.



రాజీవ్‌గాంధీ వర్థంతిని పురస్కరించుకొని నెల్లూరు ఇందిరాభవన్‌లో ఆయన తైలవర్ణ చిత్రానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు చెంచలబాబుయాదవ్, రఘురామ్‌ముదిరాజ్, నరసింహులుశెట్టి, ఉడతా వెంకట్రావ్, బాలసుధాకర్, అరుణమ్మ తదితరులు.

## కావలిలో పందుల స్వైర విహారం

కావలి పట్టణంలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. ఎక్కడ చూసినా పందుల మందలు కన్పిస్తున్నాయి. పందుల సంచారానికి తోడు కావలి పట్టణంలోని పలువార్డుల్లో అపరిశుభ్రత తాండవిస్తోంది. రోగాల మాట అటుంచితే పందుల బెడద ఎక్కువగా వుందని స్థానికులు వాపోతున్నారు. పందులు విచ్చలవిడిగా తిరుగుతుండడంతోపాటు ప్రజలపైన పడి దాడి చేస్తుండడంతో పందులంటేనే హడలి చస్తున్నారు. మే 20వ తేదీ ఓ బాలునిపై పందులు దాడి చేయడంతో గాయాల పాలయ్యాడు. వైద్యచికిత్స తర్వాత పిల్లవాడు తేరుకొన్నాడు. గతంలోనూ పది మందికి పైగా కావలీ

### పట్టించుకోని అధికార గణం

యులు పందులు కరచి గాయపడ్డారు. ప్రజల ప్రాణం మీదకు వస్తున్నా మునిసిపాలిటీ అధికారులకు, పాలకులకు ప్రజల బాధలు పట్టడం లేదని పట్టణ ప్రజలు ఆగ్రహిస్తున్నారు.

### కోటలో ఇందిరమ్మకు కష్టాలు!

పేద ప్రజలకు పక్కా గృహాలు

తరువాయి 14వ పేజీలో

## నరసింహుని హుండీ నిండింది!

పెంచలకోన నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం హుండీకి 10.26 లక్షల రూపాయల రాబడి వచ్చింది. ఉత్సవాలకు హాజరైన భక్తులు సమర్పించిన కానుకలను గుంటూరు దేవాదాయశాఖ రీజనల్ అధికారి ఎఎల్ఎస్వీ ప్రసాద్ ఆధ్వర్యంలో లెక్కించగా ఈ మొత్తం వచ్చినట్లు ప్రకటించారు. తాత్కాలికంగా స్వామి వారి వద్ద ఏర్పాటు చేసిన హుండీలో 8,46,182 రూపాయలు రాగా, అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన హుండీలో 1,08,488 రూపాయలు వచ్చింది. అలాగే అమ్మవారి వద్ద శాశ్వతంగా వుండే హుండీలో 47,015 రూపాయలు వుండినాయి. ఆంజనేయ

### బ్రహ్మోత్సవాల్లో రికార్డు ఆదాయం

స్వామి ఆలయంలో శాశ్వతంగా వుండే హుండీలో 13,371 రూపాయలు, తాత్కాలికంగా ఏర్పాటుచేసిన హుండీలో 11,663 రూపాయలు వుండినాయని అధికారులు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు సందర్భంగా పలువురు ఉద్యోగులతోపాటు సహాయ కమీషనర్ శ్రీరామ్మూర్తి, ధర్మకర్తల మండలి సభ్యులు శివకుమార్‌రెడ్డి, ప్రధానార్చకులు రామయ్య

తరువాయి 14వ పేజీలో



తడ మండలం ఇరకం దీవిలో మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రులు పిన్నమనేని వెంకటేశ్వరరావు, ఆనం రామనారాయణరెడ్డి. ప్రక్కన కలెక్టర్ రామ్‌గోపాల్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే పరసా సుబ్రహ్మణ్యం, ఎస్పీ మల్లారెడ్డి, కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ వాకాటి నారాయణరెడ్డి.

# ప్రభుత్వ క్వార్టర్లలో ప్రైవేట్ వ్యక్తులు



నెల్లూరు పొదలకూరురోడ్డులోని తెలుగుగంగ క్వార్టర్లు.

ప్రభుత్వం ఉద్యోగుల నివాసం కోసం క్వార్టర్స్‌ను నిర్మించి కేటాయించడం సహజం. ఉద్యోగస్తులకు కేటాయించిన క్వార్టర్స్‌లో వారు నివాసం వుంటుంటారు. ఆ మేరకు వారి నుండి హెచ్ఆర్ఎ కూడా జీతం నుంచి మినహాయిస్తారు. నెల్లూరు పొదలకూరురోడ్డులోని తెలుగుగంగ క్వార్టర్స్‌లో మాత్రం పరిస్థితి దీనికి భిన్నంగా వుంది. కొందరు ఉద్యోగులు తమకు కేటాయించిన క్వార్టర్స్‌ను వేరే వారికి

## క్వార్టర్లను బాడుగలకిచ్చిన తెలుగు గంగ ఉద్యోగులు

కట్టబెట్టడంతో ప్రైవేట్ వ్యక్తులు తిష్ట వేశారు. ఎ బ్లాక్‌లో 20, బి బ్లాక్‌లో 68, సి బ్లాక్‌లో 32, డి బ్లాక్‌లో 4 క్వార్టర్లు కలిపి మొత్తం 124 వున్నాయి. ఇక్కడ నివాసం వుండాల్సిన ఉద్యోగులు వీటిని ప్రైవేట్ వ్యక్తులకు బాడుగకు ఇచ్చి ఆ సొమ్మును జేబులో వేసుకొంటూ వున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తులు ఇక్కడ వుండటం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని చుట్టు ప్రక్కల నివాసం వుండే కాపురస్తులు వాపోతున్నారు.

## పిఆర్‌ఓల మాయాజాలం

పదవతరగతి పరీక్షా ఫలితాలు రావడం, విద్యార్థులు అత్యధిక మార్కులు సంపాదించడం తెలిసిందే, ఉత్తీర్ణులైన వారు ఇంటర్మీడియట్‌లో చేరేందుకు తమకు ఆసక్తి వున్న సబ్జెక్టులను ఎంపిక చేసుకోవడం చేస్తుంటారు. ఈ సందర్భంలోనే కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యజమాన్యాలు పదవ తరగతిలో మంచి మార్కులను పొందిన విద్యార్థులను తమ కళాశాలలో చేర్చుకొనేందుకు రకరకాల ట్రిక్కులు ప్రయోగిస్తున్నారు. ఫీజుల్లో రాయితీ, స్పెషల్ తరగతులు నిర్వహిస్తామని, ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సుల్లో మంచి ర్యాంకులు సాధించేలా తర్ఫీదు ఇస్తామని చెప్పి తమ కళాశాల్లోనే చేరేలా విద్యార్థులు, తల్లిదండ్రులకు ఎర వేస్తున్నారు. వారి ఆర్థిక పరిస్థితులను గమనించి ఉచిత సీటు ఇస్తామని చెప్పి ఆశ కల్గిస్తుండడంతో ఏ కళాశాలలో చేర్చాలా అనే దానిపై సరైన నిర్ణయం తీసుకోలేక సందిగ్ధావస్థలో పడుతున్నారు విద్యా

తరువ 14వ పేజీలో



నెల్లూరు ఇందిరాభవన్‌లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి రఘువీరారెడ్డి. వేదికపై వివేక, చెంచలబాబు, కోటేశ్వరరెడ్డి, మంత్రి రామనారాయణరెడ్డి, జడ్పీ ఛైర్మన్ గోవర్ధనరెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి తదితరులు.

# కాంగ్రెస్ కార్యకర్తల సదస్సు వెలవెల!

ఈనెల 23వ తేది నగరంలోని ఇందిరా భవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సదస్సు ఆశించిన మేర విజయవంతం కాలేదు.

జిల్లా పర్యటనకు వివిధ శాఖల మంత్రులు వచ్చినప్పుడు తమ సత్తా చాటుకొనేందుకు ఆనం సోదరులు ఇందిరాభవన్‌లో కార్యకర్తల సదస్సు పేరుతో సభను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అదే తరహాలో మే 23వ తేదిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ఎన్.రఘువీరారెడ్డిని జిల్లా పర్యటనకు రప్పించి రాపూరు నియోజకవర్గంలో తిప్పారు.

సాయంత్రం ఇందిరాభవన్‌లో కార్యకర్తల సదస్సును ఏర్పాటు చేసారు. గతంలో నిర్వహించిన సదస్సులతో పోల్చుకుంటే ఈసారి నిర్వహించిన సదస్సుకు కార్యకర్తలు, నాయకులు ఎక్కువమంది హాజరు కాలేదు. జిల్లాలో 10 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వున్నా కేవలం ఉదయగిరి, నెల్లూరు ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఆనం వివేకానందరెడ్డి, జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి తప్ప మిగతా ఎమ్మెల్యేలు సదస్సుకు డుమ్మా గొట్టారు.

తమ ముఖ్యమైన అనుచరులైన కార్పొరేటర్లతోనే వేదికను నింపాల్సిన దుస్థితి ఏర్పడింది. సదస్సులో పాల్గొన్న నాయకులు, మంత్రులు చేసిన ఉపన్యాసాలు సభికుల్ని వుత్తేజ పరచలేకపోయాయి. తెలుగుదేశం సర్వాధినేత

> రఘువీరారెడ్డి పర్యటనను పురస్కరించుకొని ఇందిరాభవన్‌లో ఆనం బ్రదర్స్ నేతృత్వంలో జరిగిన సదస్సు అట్టర్ ఫ్లాప్.

చంద్రబాబునాయుడుని విమర్శించడం, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని పొగడ్తలతో ముంచెత్తడం, సంక్షేమ పథకాల గురించి వివరించేందుకే అధిక ప్రాధాన్యత నిచ్చారు.

సదస్సుకు వచ్చిన నాయకులు కార్యకర్తల మనోభావాల గురించి తెలుసుకొనేందుకు ఏ ఒక్కరు కూడా ఆసక్తి చూపలేదు. కార్యకర్తల సదస్సుకు అధ్యక్షత వహించి ప్రసంగించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లసిరి గోపాలరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పేర్నేటి కోటేశ్వరరెడ్డి, పందిళ్ళపల్లి అరుణమ్మ తమ ప్రసంగాల్లో నాయకుల వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్త పరిచారు.

ఎమ్మెల్యేలు కార్యకర్తల గురించి పట్టించుకోకుండా కేవలం జెండాలు మోయించేందుకు వారిని వినియోగించుకుంటున్నారని వీరి ఉపన్యాసాల ద్వారా వెల్లడయ్యింది. జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కమిటీలు, అనుబంధ సంఘాల కమిటీల ఏర్పాటుకు ఎమ్మెల్యేలు ప్రాధ్యాన్యత నివ్వలేదన్న సంగతి కూడా ఈ సదస్సులో మరోసారి బహిర్గతమైంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్నా పార్టీ ప్రతిష్ట పెంచేందుకు, కార్యకర్తల సమస్యలను తీర్చేందుకు ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదు.

గత నెల ఏప్రిల్ 9న ఇందిరా

తరువ 14వ పేజీలో


# సంఘమిత్ర విద్యాలయం

WE HELP THE CHILD TO HELP HIMSELF

(ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిన సంస్థ)

(ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియం హైస్కూల్)

భక్తవత్సలనగర్, నెల్లూరు - 4. ఫోన్ : 0861 - 2324525, 6953221

గత 28సంవత్సరాలుగా ఉత్తమ విద్యాబోధన అందిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న విద్యాసంస్థ




500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు

2007 - 2008 పదవతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన మా విద్యార్థినీ విద్యార్థులకు అందుకు తోడ్పడిన మా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు మా హృదయ పూర్వక అభినందనలు

సంపూర్ణ విద్యను అందించాం! అద్భుత విజయాలు సాధించాం!!

INTEGRATED 5 YEARS IIT FOUNDATION PROGRAMME

- MATHS OLYMPIAD
- SCIENCE OLYMPIAD
- CYBER OLYMPIAD
- AIEEE, EAMCET
- TARGET IIT - JEE

డైరెక్టర్: శ్రీమతి బి. లీలావతి M.A., B.L., M.Ed.

కరస్పాండెంట్: కె. రవీంద్రరెడ్డి M.A. (Litt), B.L., M.Ed. Cell : 94400 87333

# బోర్లకు రిపేర్లు... కొళాయిలకు మూతల్లేవు!

... కార్పొరేషన్ ఘనతిది



నెల్లూరులో మంచినీటి కొరతకు అధికార్లు, పాలకుల నిర్లక్ష్యమే కారణమని చెప్పాలి. నగరంలో కొళాయిల్లో నీరు రాకున్నా ప్రజలకు నీటి ఇబ్బంది లేకుండా వుండాలని పదేళ్ల క్రితం మునిసిపాలిటీ వీధి కూడలికొక బోరు ఏర్పాటు చేసింది. వీటి మరమ్మత్తులను ఎవరూ పట్టించుకోక పోవడం వల్ల ఫత్తేఖాన్‌పేట, గాంధీనగర్, వెంగళరావునగర్, తడికలబజారు, రంగనాయకులపేట, పొదలకూరురోడ్డులో దేనికీ పనికి రాకుండా పోయిన బోర్లు వందల సంఖ్యలో దర్శనమిస్తున్నాయి. వీటికి మరమ్మత్తులు చేయిస్తే నగరంలో కొన్ని ప్రాంతాల్లో మంచినీటి సమస్య మటుమాయమవుతుంది.

నగరంలోని 200లకు పైగా కార్పొరేషన్ వీధి కొళాయిలకు మూతలు లేవు. దీనివల్ల ప్రతిరోజు లక్షల గ్యాలన్ల నీరు వృధాగా డ్రైనేజీ కాల్వల్లో కలసి పోతుంది. కార్పొరేషన్ కొళాయిల్లో ప్రతినిత్యం అరగంటకు మించి నీళ్లు రావు. అందులో సగం నీరు కాలువల్లో కలసిపోవడం వల్ల నీటిసమస్య ఏర్పడుతుంది. కార్పొరేషన్ కొళాయిలకు మోటార్లు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకొన్న సంపుల విషయమై కార్పొరేషన్ దృష్టి పెడితే నగరంలో మంచినీటి సమస్య దరిదాపులు పరిష్కారమై పోతుంది. పలువురు నాయకులు, కార్పొరేటర్లు, గల్లీలో లీడర్లు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లకు వున్న కార్పొరేషన్ నీటి కొళాయిలకు మోటార్లు బిగించుకొని వుండడం వల్ల ఈ వ్యవహారం ఎవరికీ పట్టడం లేదు. నెల్లూరు కార్పొరేషన్ కమీషనర్‌గా మంచి ఐఎఎస్ అధికారి వచ్చే వరకు మంచి నీటికి జనం కటకటలాడక తప్పేట్లు లేదు.




# విదేశాలకు నేరపక్షులు!

ఏదో ఒక తప్పు చేయడం, జైలు శిక్ష తప్పదని తెలియగానే ఇతర దేశాలకు వుడాయించడం జిల్లాలో పలువురికి పరిపాటిగా మారింది. వీరికి పోలీసులు సహకరిస్తుండడం విశేషం. ఈ ఎత్తుగడల వల్ల నేరస్తులకు శిక్ష పడక పోగా బాధితులకు మాత్రం అన్యాయం జరుగుతుంది. జిల్లా వ్యాప్తంగా విదేశాలకు చెక్కేసిన నేర పక్షులు 200 మంది వరకు వుంటారని అంచనా. వీరందరికి కోర్టు వారెంట్లను జారీ చేసింది. అధికారులు, పోలీసులు సక్రమంగా విధులు నిర్వహిస్తే వీరు తప్పించుకోవడం అసాధ్యం. మహిళలపై అత్యాచారయత్నం, దోపిడీలు, హత్యలు, గలాటాల్లో ప్రధాన నిందితులుగా వున్నా విదేశాలకు ఒక పథకం ప్రకారం చెక్కేస్తున్నారు. ఒకవేళ ఈ కేసుల్లో అరెస్ట్ అయినా బెయిల్‌పై బయటకు వచ్చి ఊరు మార్చి దొంగ పాస్ పోర్టు పుట్టించి విదేశాలకు వెళ్లి పోతున్నారు. నివాస ధ్రువీకరణ పత్రం ఇచ్చే సమయంలో రెవిన్యూ అధికారులు, పోలీస్ స్టేషన్‌లో కేసులు లేవని సర్టిఫికేట్ ఇచ్చేటప్పుడు పోలీసులు, పాస్ పోర్టు విచారణ సమయంలో స్పెషల్ బ్రాంచి పోలీసులు సక్రమంగా విధులు నిర్వహిస్తే వీరు తప్పించుకోవడం అసాధ్యం.

**కోర్టు వారెంట్లున్నా పాస్‌పోర్టులు.**

ఎస్పీగా మల్లారెడ్డి బాధ్యతలు స్వీకరించాక పెండింగ్ వారెంట్లపై ఒత్తిడి పెంచారు. దీంతో గల్ఫ్‌కు వెళ్లిన వివిధ కేసుల్లో వున్నవారిని ఇండియా రప్పించడానికి చర్యలు చేపడుతున్నారు. కేసుల్లో అరెస్ట్ చేసిన వ్యక్తులను బెయిల్ ఇచ్చే సమయంలో పూచికత్తు ఇచ్చిన వారిని అదుపులోకి తీసుకొని వీరిని తిరిగి స్వదేశం రప్పించేందుకు పథక రచన చేస్తున్నారు. ప్రపంచంలోని విమానాశ్రయాలకు, ఓడరేవులకు వారెంట్లు వున్న వ్యక్తుల తాలూకా ఫోటోలు, వివరాలను ఇంటర్ నెట్ ద్వారా పంపే ప్రయత్నం జరుగుతుంది. విదేశాలకు చెక్కేసిన 200 మంది నేర పక్షులను తిరిగి నెల్లూరు రప్పిస్తే గానీ జిల్లా పోలీసుల పరువు నిలువదు.



# బ్రీత్ అనలైజర్లు ఎక్కడ?

రాష్ట్ర ప్రభుత్వం, రవాణాశాఖ రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్నో వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టింది. ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు, వాహనాలు నడిపే డ్రైవర్లు మద్యం తాగడం వల్ల జరుగుతున్నాయని నిర్ధారించింది.

**తాగి ప్రమాదాలు చేస్తున్న డ్రైవర్లు**

ఇటువంటి డ్రైవర్ల ఆట కట్టించేందుకు బ్రీత్ అనలైజర్లను పోలీసులు, రవాణా శాఖాధికారుల చేతికిచ్చింది. కొన్నాళ్లు మాత్రమే వీటిని ఉపయోగించిన పోలీసులు, రవాణా శాఖాధికారులు ప్రక్కన పెట్టేశారు. తనిఖీలు చేయడమే మానేశారు. దీంతో డ్రైవర్లు ఎప్పటి మాదిరి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారు. ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. జిల్లాలో యమకింకరులుగా మారిన ఐరన్‌ఓర్ లారీల డ్రైవర్లు ఈ యేడు 102 ప్రమాదాలు చేస్తే అందులో 75 మంది ప్రాణాలు అనంత వాయువుల్లో కలసి పోయాయి. 150 మందికి పైగా క్షతగాత్రులయ్యారు. విచిత్రమేమంటే ఈ ప్రమాదాలన్నీ డ్రైవర్లు మద్యం మత్తులో వుండే చేసినవని పోలీసుల దర్యాప్తులో వెల్లడయ్యింది. బ్రీత్ అనలైజర్లను ప్రభుత్వం పోలీసులకు, రవాణా శాఖాధికారుల చేతికిచ్చి ఆరేళ్లయ్యింది. వీటిని

తరువాయి 14వ పేజీలో

# రవాణా శాఖలో కలకలం

జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో మే 22న ఎసిబి డిఎస్పీ చౌదరి కలకలం సృష్టించారు. మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు నరసింహారావు కోసం కార్యాలయానికి వచ్చిన డిఎస్పీ చౌదరి ప్రక్కనే గల రవాణాశాఖ కార్యాలయంలోకి రావడంతో ఉద్యోగులతోపాటు, ప్రైవేటు వ్యక్తులు, దళారీలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. ఎసిబి రైడ్ వుందేమోనని భావించి మధ్యవర్తులు హడలిపోయారు. ఆర్‌టిఏ కార్యాలయంలో నిత్యం ప్రైవేట్ వ్యక్తుల హడావిడి, దళారీల హవా కన్పిస్తూనే వుంటుంది. దళారీలను ఆశ్రయించందే అక్కడ ఏ పని జరగదనేది తెలిసిందే. ఈ పరిస్థితుల్లో ఆకస్మికంగా ఎసిబి డిఎస్పీ రాకతో ఉద్యోగులు, దళారీలు భయపడ్డారు. దాడి జరుగుతుందేమోనన్న అనుమానంతో ఎవరికి వారు గోడ దూకి పారిపోయారు. ఉద్యోగులు అప్రమత్తమయ్యారు. వివిధ విభాగాలను తనిఖీ చేసిన చౌదరి రెండు మ్యాక్సీ క్యాబ్‌లకు సంబంధిం

**ఎసిబి డిఎస్పీని చూసి దడచుకొన్నారు**

తరువాయి 14వ పేజీలో

# రాత్రిళ్లు వైద్యం గగన కుసుమం




నెల్లూరు పెద్దాసుపత్రిలో పేదలకు వైద్యం అంతంతమాత్రమన్నది అందరికీ తెలిసిందే. కానీ ఈ పాటి వైద్యం కూడా పగలే చేస్తున్నారు. రాత్రి పూట వైద్యమందక రోడ్డు ప్రమాద బాధితులు, అత్యవసర వైద్యం అందాల్సిన రోగులు లబోదిబోమంటున్నారు. గతవారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన కొందరు వ్యక్తులు అర్థరాత్రి వేళ వైద్యానికి పెద్దాసుపత్రికి వెళ్తే స్పందించిన వారే లేరు. క్షతగాత్రులు బాధ భరించలేక ఆర్తనాదాలు చేస్తున్నా పట్టించుకొనే దిక్కు లేకుండా పోయింది.

రాత్రి వేళల్లో రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులు, అత్యవసర వైద్యం చేయించుకోవాల్సిన వ్యక్తులొస్తే వీరికి తక్షణ వైద్యం చేయను డాక్టర్లు వుండరు. నర్సులు, డాక్టర్లకు ఫోన్ చేస్తే వారు కేసును బట్టి ఇళ్ల నుంచి బయలుదేరి వస్తారు. ఒకవేళ వచ్చినా మామూలుగా చూడాల్సిందే తప్ప ఎక్స్‌రే, రక్త పరీక్ష, స్కానింగ్ పరీక్షలు చేయను ఆ సమయంలో సిబ్బంది వుండరు. వీరంతా అందుబాటులో వుండాలని ఆస్పత్రి ఆవరణలో కట్టించిన క్వార్టర్లలో ఎవరూ నివాస ముండడం లేదు. ఈ విషయమై కొందరు రోగులు కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ

**పెద్దాస్పత్రిలో దుస్థితిది**

తరువాయి 14వ పేజీలో

## ఆ ముద్దు... ఎంత ముద్దో



మిస్ ఇండియా సాయాలీ భగత్ బాలీవుడ్‌లో అడపాదడపా నటిస్తూ టాలీవుడ్‌పై కన్నేసింది. ఆమె కోరుకొన్నట్టే తడువుగా నరేష్ సరసన బ్లేడ్ బాబ్జీ చిత్రంలో నటించే ఛాన్స్ చిక్కింది. మల్లికా షెరావత్, తనుశ్రీదత్తా బాటలో ఎక్స్‌పోజింగ్ చేస్తూ గుర్తింపు తెచ్చుకోవాలనుకొంటున్న సాయాలీ ఇటీవల ట్రైన్ చిత్రంలో ఇమ్రాన్ హష్మీతో కలసి నటించింది. ఈ చిత్రంలో హష్మీతో ముద్దు సీన్‌లో హాట్ హాట్‌గా నటించడం మర్చిపోలేని అనుభూతి అని చెప్పింది. ఒక టెలిషోలో రాహుల్ ద్రావిడ్‌ను ప్రపోజ్ చేసి ఈ డేర్ డెవిల్ పెద్ద సంచలనమే సృష్టించింది.

## ఆయనడిగితే కాదంటానా?



హైదరాబాద్: హీరోయిన్ టబూ అప్పుడప్పుడు మాత్రమే తెలుగు తెరపై దర్శనమిస్తుంది. బాలీవుడ్‌తో పాటు తమిళ చిత్రాల్లోనూ టబూ నటిస్తుంది. ఈ మధ్య ఇదీ సంగతి చిత్రంలో అబ్బాస్ సరసన నటించిన టబూ పాండురంగడు సినిమాలో నందమూరి బాలకృష్ణతో వెండితెరపై కనిపించనుంది. చెన్నకేశవరెడ్డి సినిమాలో అప్పుడెప్పుడో బాలకృష్ణ సరసన నటించింది. పాండురంగడు చిత్రం స్టిల్స్ చూస్తుంటే ఈ చిత్రంలో ఆమెంత బోల్డ్‌గా నటించిందో వివరించనక్కరలేదు. ఈ విధంగా ఎందుకు నటించారని టబూను అడిగితే దర్శకుడు రాఘవేంద్రరావు నా గురువు. కూలీ నెం.1 చిత్రంలో ఆయన నేర్పిన నటన వల్లే ఇన్నాళ్లు హీరోయిన్‌గా రాణించాను. పాండురంగడులో ఆయన నటించమన్నారు... నేను నటించాను. ఈ విషయమై మాట్లాడను ఇంకేమీ లేదంది.

## నా అందం... నా ఇష్టం!



మోనా చోప్రా పేరు కలసి రాలేదని షెర్లిన్ చోప్రాగా పేరు మార్చుకొని తన అందచందాలతో బాలీవుడ్ జనాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. షెర్లిన్ కొత్తగా 'దర్ద్ – ఎ – షెర్లిన్' ఆల్బమ్‌లో షవర్ అలీ సరసన హాట్ హాట్‌గా కనిపించనుంది. ఇప్పటికే పెటాయాడ్స్‌లో ఎక్స్‌పోజింగ్ చేసిన షెర్లిన్ మరోసారి ఈ మ్యూజిక్ వీడియోతో సంచలనం సృష్టిస్తుందంటున్నారు. ఈ విషయమై ఆమె మాట్లాడుతూ నేనిలా కనిపించడానికి కారణం షారూక్ ఖానే. ఎందుకంటే 'ఓం శాంతి ఓం'లో షారూక్ సిక్స్ ప్యాక్స్‌తో తన బాడీని ఎక్స్‌పోజ్ చేశాడు. అందుకే నేను కూడా నాకున్న అందాలను ఎక్స్‌పోజ్ చేస్తే తప్పేంటి అంటూ ఎదురు ప్రశ్నిస్తుంది.

## అందాలే చూడరు



నాలుగైదు తెలుగు చిత్రాల్లో నటించినా సమీరారెడ్డికి అదృష్టం కలసి రాలేదు. దీంతో హిందీ చిత్రాల్లోనే నటిస్తుంది. ఈ మధ్య ఆమె నటించిన రేస్ చిత్రం బాగా ఆడుతుంది. ఇటీవల హైదరాబాద్ వచ్చిన సమీరారెడ్డిని కలసి ప్రేక్షకులు మిమ్మల్ని సెక్సీ సింబల్‌గానే గుర్తిస్తున్నట్లున్నారే అని అడిగాను. దీనికి సమాధానంగా మీరు పొరబడుతున్నారు. ప్రేక్షకులకు కావలసింది అందమొక్కటే కాదు. నటన కూడా. మీరన్నట్లు నా అందాలే కనువిందు చేస్తాయంటే నేనొప్పుకోను. నా డ్రెస్‌సెన్స్‌తోపాటు నా పాత్ర తీరు కలిపితేనే నటిగా ఇక్కడ వుండగలుగుతాను. నాకే కాదు ఇది అందరికీ వర్తిస్తుంది. నా పాత్రల తీరు మరీ అంత అసహ్యంగా కనిపించడం లేదు కదా అంది. ప్రతి విషయంలోనూ వైవిధ్యంగా ఉండాలని తపిస్తాను. నా చర్మానికి తగిన కాస్మొటిక్స్‌నే వాడతాను. పాత్రకు తగ్గ వేషధారణ వుంటేనే ప్రేక్షకులు ఆదరిస్తారని సమీరా చెప్పింది.

## కోపమొస్తే బొమ్మలేస్తా!



కంత్రీ చిత్రంతో మంచి గుర్తింపు రావడంతో హీరోయిన్ హన్సిక సంతోషంగా వుంది. ఇటీవల హైదరాబాద్ వచ్చిన ఆమె పిచ్చాపాటీగా మాట్లాడింది. నిజ జీవితంలోనూ సరదా సరదాగే వుంటాను. గుడికి కూడా వెళ్తాను. మనం ఎంత కష్టపడి పని చేసినా లక్ అనేది కూడా కలసి రావాలంటుంది. నిజ జీవితంలోనూ నేనెంతో అదృష్టవంతురాలిని. లేకుంటే ఇంత మంది అభిమానం ఎలా దొరుకుతుందంది. నటిగా స్థిర పడాలనుకున్న తర్వాత పలానా పాత్రల్లోనే నటిస్తానని మడి కట్టుకోకూడదు. అయితే సినిమా అన్నాక, కథ, బ్యానర్, దర్శకుడు ఇవన్నీ కూడా చూడాలి. నాకు పెద్దగా కోపం రాదు. ఒక వేళ వస్తే తగ్గే వరకు బొమ్మలేస్తూ కూర్చుంటానని చెప్పుకొచ్చింది.

Registered : RN 1156 / 57
No. PLG / NL / 9 - 8 / 06


### జనం గుండెల నిండా తెలంగాణామే!

# ఉపఎన్నికలతో వైఎస్ వైభవం సమాప్తమా?

ఉపఎన్నికల ఘట్టం ముగిసింది. ఫలితాల కోసం ఎదురు చూడడమే మిగిలింది. అన్ని రాజకీయపార్టీలు చకోర పక్షులుగా మారిపోయి వున్నాయి. అందరిలోనూ ఉత్కంఠ. సాధారణ ఎన్నికలకు ఏ మాత్రం తీసిపోని ఆసక్తి. ఇంత రాజకీయ ఉద్విగ్నత సృష్టించిన ఉపఎన్నికలు గతంలో ఎప్పుడూ చూడ లేదు. వీటి ఫలితాల వల్ల ప్రభుత్వంలో వచ్చే మార్పులేవీ లేవు. ఆ కోణంలో చూస్తే ఎవరు గెల్చినా, ఎవరు ఓడినా మార్పులేవీ వుండవు. కానీ ఈ ఫలితాలకు భవిష్యత్తు రాజకీయాన్ని తీర్మారు చేసే శక్తి వుంది. ఫలితాలు ఎట్లా వుంటాయి అనే సందేహానికి, శంకకు, సందిగ్ధానికి తావు లేదు. మహా భారతంలో శకుని మామ మాయాజూదానికి పాండవులు పరాజితులైనట్లు, కె.చంద్రశేఖరరావు విసిరిన తెలంగాణా సెంటిమెంట్ అనే పాచిక అటు వైఎస్ రాజశేఖరరెడ్డిని, ఇటు చంద్రబాబును చిత్తు చేసేసింది. అది ఖాయం. ఖైరతాబాద్, తెర్లాం వదలి పెట్టి టిఆర్ఎస్ రాజీనామాల వల్ల ఉపఎన్నికలు జరిగిన 16 అసెంబ్లీ స్థానాలలో మెజార్టీ టిఆర్ఎస్‌కే, దక్కుతుందని చెప్పడానికి పెద్దగా ఆలోచన అవసరంలేదు. నాలుగు ఎమ్పీ స్థానాల పరిస్థితి కూడా అంతే. టిఆర్ఎస్ కారు జోరులో కాంగ్రెస్ హస్తం, తెలుగుదేశం సైకిల్ ఢీలా పడిపోయాయి. తెలుగుదేశం పరిస్థితి కొంత నయం. రెండు లేదా మూడు స్థానాలలో వారు గెలుపుకు దగ్గరగా కన్పిస్తున్నారు. కాంగ్రెస్ పరిస్థితి చాలా హీనం. ఆరేడు నియోజకవర్గాలలో మూడవ స్థానం తప్పదని జోస్యం చెప్తున్నారు. ఎన్ని పథకాలు అమలు చేశాడు వైఎస్ ఈ నాలుగేళ్లలో. ప్రజలలో ప్రతి ఒక్కరికీ, ప్రతి కుటుంబానికీ ఏదో ఒక ప్రయోజనం కల్గేట్లు చూశాడు. ఆరోగ్యశ్రీ కొన్ని లక్షల కుటుంబాలకు జీవితం పట్ల ఆశ కల్గిస్తున్నది. ఇందిరమ్మ ఇళ్లు ఎందరికో గూడు కల్పిస్తున్నాయి. సబ్సిడీ బియ్యం, పావలా వడ్డీ, ఉచిత విద్యుత్, రైతుల అప్పులు మాఫీ, కరెంటు బకాయిల రద్దు, మైనార్టీలకు స్కాలర్ షిప్‌లు, బిసిలకు కాలేజి ఫీజులు, వృద్ధులకు పింఛన్లు... ఇట్లా చెప్పుకొంటూపోతే జాబితా అనంతంగా సాగుతుంది.

కొరవ 4 పేజీలో


## శ్రీ చంద్రారెడ్డి జూనియర్ కాలేజి

మద్రాస్ బస్టాండ్ - నెల్లూరు. ఫోన్ : 2333527.

జూనియర్ ఇంటర్ | జూనియర్, సీనియర్ ఇంటర్‌లో అధిక మార్కులు సాధించిన మా ఆణిముత్యాలు | సీనియర్ ఇంటర్


MD. వల్కా సుల్తానా
459/ 470 | 969/ 1000


P.N.V.L. ప్రతీక
460/ 470 | 968/ 1000


T. నరేష్ కృష్ణ
445/ 470 | 961/ 1000

ఇంటర్ MPC, BiPC, HEC (EM/TM) లకు అడ్మిషన్లు జరుగుచున్నవి.

- జూనియర్ ఇంటర్ ఇతర కళాశాలలో చదివిన విద్యార్థులు సీనియర్ ఇంటర్ మా కాలేజీలో చేరవచ్చును.
- బాల బాలికలకు వేర్వేరు హాస్టల్ వసతి కలదు.
- బాలికలకు వ్యాను సౌకర్యం కలదు.
- సీనియర్ Bi.P.C పూర్తి అయిన విద్యార్థులకు Maths 1A, 1B, 2B లో శిక్షణ 25-6-2008 నుండి ప్రారంభం.

డైరెక్టర్ : చంద్రారెడ్డి

జిల్లా 1st ర్యాంకు,
ముఖ్యమంత్రి గారి ప్రతిభ అవార్డులు పొందిన సంస్థ

Veda Vyasa 20 years

• Play Class to 10th అడ్మిషన్లు జరుగుచున్నవి

Veda Vyāsa
వేదవ్యాస school

Magunta Layout Ph: 2302228
Aravinda Nagar Ph: 2341818

## DR. BEZAWADA GOPALA REDDY WOMEN'S ACADEMY

(A Degree college for women. Affiliated to S.V. University. - English Medium only)

Sri Kasturidevi Vidyalayam Campus, Dargamitta, Nellore - 524 003.
Ph : 0861 - 2326461, 0861 - 2321270, Cell : 93471 01780.



### A NUMERO UNO :

- An Exclusive Private Women's College with an alluring ambience.
- A most sought after destination for women's education.
- An opportunity to secure merit scholarships.
- A safe place for women students
- Training Technical & Soft Skills required by industry.
- Training for Campus Placement Mission (CPM) by JKC
- An institution where skills latent are honed to full potential.
- A rotaract club to promote leadership dynamics.

Admissions are on..
Be The First
To Get In

| COURSES OF STUDY |
|---|
| 1. Maths - Physics - Computer Science |
| 2. Maths - Statistics - Computers Science |
| 3. Microbiology - Zoology - Chemistry |
| 4. Bio-chemistry - Microbiology - Chemistry |
| 5. Bio-Technology - Zoology - Chemistry |
| 6. Bio-Technology - Chemistry - Computer Applications |

| YEAR | % of Results |
|---|---|
| 2002 | 88.0 |
| 2003 | 95.0 |
| 2004 | 95.3 |
| 2005 | 100.0 |
| 2006 | 96.0 |
| 2007 | 98.2 |
| 2008 | 94.6 |

Launching B.Com., Computer Applications this year

DR. B.G.R BECKONS TO A WORLD OF ACADEMIC EXCELLENCE

Secretary & Correspondent
SRI. J.V. REDDY

President
SRI. G.V.K.REDDY

Principal
SRI SANNAPAREDDY RAGHAVA REDDY

YOUR DREAM DESTINATION : Sri Kasturidevi Vidyalayam Campus, Nellore -3.


Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.